నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | మార్చి 03, 2024 | www.navatelangana.com

సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

- కాంగ్రెస్ యువ నాయకులు మోహమ్మద్ ఇమ్రాన్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, డీసీసీ మాజీ అధ్యక్షులు ఉబెదుల్లా కొత్వాల్ కు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడంపై యువజన కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ ఇమ్రాన్ హర్షం వ్యక్తం చేశారు. కొత్వాల్ ను ఆయన నివాసంలో కలిసి పూలమాలలు, శాలువా లతో ఘనం గా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి 40 ఏళ్ల నుంచి విశేష సేవలం దిస్తున్న కొత్వాల్ కు సముచిత స్థానం దక్కిందన్నారు. కొత్వాల్ కు చైర్మన్ పదవి ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇద్రిస్, నవీద్, రయీాజ్, అతహర్,అసరా,ఫెరోజ్, మోయిజ్, అజీమ్, జమీర్, అహ్మద్, హసన్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన కార్పొరేషన్ చైర్మన్

- మా సేవలను గుర్తించి చైర్మన్ పదవులిచ్చారు
- రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్ తో పాటు ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అందాని, క్రిష్టియన్ మైనారిటీ చైర్మన్ దీపక్ జాన్ కలిశారు. మా సేవలను గుర్తించి చైర్మన్ పదవులు ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇంగ్లీష్ పరీక్ష రాయలేదని విద్యార్థి నిరాశ

- పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా చేరుకున్న వైనం



నవతెలంగాణ- మహమ్మదాబాద్

పది నిమిషాలు పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా చేరుకున్న ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థి ఇంగ్లీష్ పరీక్ష రాయకుండా నిరాశతో తిరిగి వెళ్ళింది.గండిడ్ మండల విశ్వభారతి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి నంచర్ల గురుకుల కళాశాలలో ఇంటర్ పరీక్షలు రాస్తుంది.శనివారం ఇంటర్ ద్వితీయ ఇంగ్లీష్ పరీక్ష ఉండడంతో పరీక్ష ప్రారంభ సమయం ముగియడంతో సిబ్బంది గేటు మూశారు.విద్యార్థి పరీక్ష రాయడానికి లోపలికి పంపించమని అక్కడున్న పోలీస్ కానిస్టేబుల్‌ని వేడుకున్నది. కానిస్టేబుల్ సంబంధిత ప్రిన్సిపాల్ కు సమాచారం ఇవ్వగా అప్పటికే సమయం 9:20 నిమిషాలు కావడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థిని పరీక్ష రాయడానికి అనుమతించలేదు. దీంతో విద్యార్థి తీవ్ర నిరాశతో వెళ్ళిపోయింది.

శ్రీకాంత్‌కు ఘనంగా సన్మానం



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రణాళిక గణాంకాధికారిగా శ్రీకాంత్ విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన గురుకుల ఫలితాలలో డిగ్రీ లెక్చరర్ గా పదవి పొందారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి. శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు.కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ లిఖితారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ డిటి దీపిక, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్ రావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

6న సీఎం రేవంత్ రెడ్డి రాక



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పార్లమెంటు ఎన్నికల ప్రచార అని పాలమూరు ప్రజా దీవెన సభతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చందర్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ ముఖ్య మంత్రి నివాసంలో ఉమ్మడి జిల్లా శాసనసభ్యులతో కలిసి ఆహ్వానించారు. ముఖ్య మంత్రి అయిన తర్వాత సొంత జిల్లాకు వస్తున్న రేవంత్ రెడ్డి ఇచ్చే హామీ లపై పార్టీ శ్రేణులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి నిధులు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందని వారు తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఇతర పెండింగ్ లో ఉన్న పథకాలకు నిధులు విడుదల చేయాలని శాసనసభ్యులు కోరుతారని వారు తెలిపారు. 6 వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పాలమూరు న్యాయ యాత్ర ముగింపు భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మహబూబ్ నగర్ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, షాద్నగర్ శాసనసభ్యులు, మైనారిటీ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్ తదితరులు ఉన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల మునుమోక్షంలో విద్యార్థులు శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శివకుమార్ డీఈవోగా కే కార్తీక్ రెడ్డి ఎంఈఓగా టి అక్షిత ప్రధానోపాధ్యా యురాలుగా బాధ్యతలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి రాజు నాయక్ హాజరై మాట్లాడారు విద్యార్థులు ఈరోజు ఉపాధ్యా యులైన సందర్భంగా తమ యొక్క బాధ్యతలను ఎలా నిర్వహించాలి అని చక్కగా నిర్వహించారని అన్నారు బాధ్యతలు తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమన్నారు. విద్యార్థులు మంచిగా విద్యను అందించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.కార్యక్రమంలో ప్రధానో పాధ్యా యులు కిష్టయ్యనాయక్, ఉపాధ్యాయురాలు రమాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



ఎల్‌ఆర్‌ఎస్‌పై ఆశలు

- 10 ఏళ్లుగా నివాస స్థలాల కోసం ధరఖాస్తులు
- సొంతింటి జాగా క్రమబద్ధీకరణక చర్యలు
- పెద్ద ఎత్తున నిర్మాణాలు జరిగే అవకాశం
- గతంలో దరఖాస్తులు చేసుకున్నవారికి పత్రాలు ఇవ్వాలి: గద్వాల సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం కోసం ఉమ్మడి జిల్లాలో వేలాది మంది ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వం 2020లో ఎల్‌ఆర్‌ఎస్ చేస్తామని ప్రకటన చేసింది. దీంతో వేలాది తమ ఆవాసాలను క్రమబద్ధీకరణ చేసుకున్నారు. కొందరైయితే.. నిర్మాణాలు ఉంటేనే ఆన్‌లైన్ అవుతుందని చెప్పడంతో కొంతమంది లక్షలు ఖర్చు పెట్టి ఇండ్ల నిర్మాణం చేసుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రంలో 50 మందికి పైగానే



ఇండ్లు నిర్మించుకున్నారు.రెండుసార్లు ఆన్‌లైన్ నమోదు చేసుకున్నారు. అయినా వారికి క్రమబద్ధీకరణ జరగలేదు. దేవాదయ, వక్ఫ్, ప్రభుత్వ, కోర్టు వివాధాల్లో ఉన్న భూములు తప్ప మిగితావి అన్ని క్రమబద్ధీకరణ చేయాల్సి ఉంది. ఇంటికి వచ్చి పోటోలు సైతం దించు కున్నారు. ఆన్‌లైన్ చేస్తున్నామని చెప్పారు. నాలుగేళ్ల కావస్తున్నా.. క్రమబద్ధీకరణ జరగలేదు.

క్రమబద్ధీకరణ ద్వారా జాగాలకు ఆవాస పత్రాలు ఇస్తే... పేదలు ఇంటి నిర్మాణం చేసుకుంటారు. ఒక్కోకరు 20 ఏళ్ల నుండి జాగాలో ఉన్నవారికి సైతం క్రమబద్ధీకరణ చేయడం లేదు. జిల్లాలు మున్సిపాల్టీలు, గ్రామ పంచాయితీల పరిధిలో ఉన్న అక్రమ లేఅవుట్‌లను సరి చేయడానికి తలపెట్టిన ఎల్‌ఆర్‌ఎస్ విధానం పట్ల పేదలకు న్యాయం జరగకపోగా లక్షల్లో ఖర్చు అవుతోంది. ఒక్కో జిల్లాలో 50 వేలకు పైగా ఐదు జిల్లాల్లో 2.34 లక్షల మంది ధరఖాస్తు చేసుకున్నారు. ఆన్‌లైన్ చేసుకోవడం తప్ప క్రమబద్ధీకరణ జరగలేదు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని పలు పార్టీలు కోరుతున్నాయి.

గత పదేళ్లుగా ప్రభుత్వ జాగాలో గుడిసెలు వేసుకొని పట్టాల కోసం ఎదురు చూస్తున్నారు. నివాస్థలాకు పట్టాలు ఇస్తామని గత ప్రభత్వుం ఏడాది కాలంలోనే మూడు సార్లు ఆన్‌లైన్ కోసం ప్రకటన చేసింది. ఆన్‌లైన్ చేస్తున్నారు తప్ప జాగాలను క్రమబద్ధీకరణ చేయడం లేదు. లబ్ధిదారులు అధికారుల చుట్టూ కాల్లు అరిగేలా తిరిగినా.. ఏలాంటి ప్రయోజనం లేదు.తెలంగాణ రాష్ట్రంలో కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ పై చేసిన ప్రకటనతో లబ్ధిదారుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. ఈ ప్రభుత్వమైనా ఎల్‌ఆర్‌ఎస్ లబ్ధిదారులకు నివాస పత్రాలు త్వరగా ఇవ్వాలని పలు పార్టీలు ప్రజా సంఘాల వారు కోరుతున్నారు.

ఖరారు కాని విధానాలు

ఎల్‌ఆర్‌ఎస్ చేయడంలో ఇంకా విది విధానాలు ఖరారు కాలేదు. ముఖ్యంగా జగా ఉన్న వారి నుండి కొంత రుసుము తీసుకొని క్రమబద్ధీకరణ చేస్తామని చెబుతున్నారు. అయితే 20 ఏళ్ల నుండి ఇంట్లో ఉన్నామని ఇప్పుడు ప్రభుత్వానికి డబ్బులు ఎందుకు ఇవ్వాలని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉచితంగా క్రమ బద్దీకరణ చేయాలని కోరుతున్నారు.

గతంలో దరఖాస్తులు చేసుకున్న వారికి పత్రాలు ఇవ్వాలి

వెంకటస్వామి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, గద్వాల



పేదలు ప్రభుత్వ జాగాల్లో గుడిసెలు వేసుకొన్న వారికి క్రమబద్ధీకరణ పథకం వర్తింప చేయాలి. 20 ఏళ్లగా ఉంటున్న జాగాకు క్రమబద్దీకరణ పేరుతో డబ్బులు అడగడం భావ్యం కాదు. ఎటవుంటి రుసుం లేకుండా దరఖాస్తు చేసుకున్న ప్రతి జాగాను ఆన్‌లైన్ చేసి పత్రాలు అందజేయాలి. గతపాలకుల మాదిరిగా నాన్చకుండా క్రమబద్దీకరణ చేయాలని కోరుతున్నాం.

ప్రశాంతంగా ముగిసిన ఆంగ్లం పరీక్ష:డీఐఈఓ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ ద్వితీయ సం. ఆంగ్లం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలియజేసారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్లు అనుమతించ కూడదన్నారు. సిబ్బంది సైతం సెల్ ఫోన్లు పరీక్ష ముగిసిన అనంతరమే మొబైళ్లను వాడాలని సూచి ంచారు. మూడో రోజు 33 పరీక్ష కేంద్రాలలో ద్వితీయ సంవ త్సరం ఆంగ్ల పరీక్షకు మొత్తం 9775 మంది విద్యార్థులకు గాను 9570 మంది హాజరయ్యారు. 205 మంది విద్యార్థులు గైర్హాజర య్యారు. హాజరైనవారిలో మొత్తం ద్వితీయ సం. 7894 జనరల్, 1676 ఒకేషనల్ విద్యార్థులున్నారు. ఇంటర్ బోర్డు నియమ నిబంధనల మేరకు పరీక్షలు ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేసారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రతీ కేంద్రంలో వైద్య సిబ్బంది అందు బాటులో ఉన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం ఛీఫ్ సూప రింటెండెంట్లు, అడిషనల్ సీ.యస్, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడి యన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి



మహమ్మదాబాద్ : మండలకేంద్రంలోని ఏటీఆర్ ఉన్నతపాఠశాల 2024-24 అకడమిక్ ఇయర్ 9 వ బ్యాచ్ పదవతరగతి వీడ్కోలు సమావేశాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహ బూబ్ నగర్ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్ధన్ పాల్గొని,విద్యార్థులు చెడుఅలవాట్లకు లోనుకాకుండా,అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడకుండా చక్కని క్రమ శిక్షణనూ అలవర్చు కొని పాఠశాలకు, తల్లిదండ్రులకు ,దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, వాగ్దేవికాలేజ్ కరస్పాండెంట్ విజేత వెంకటరెడ్డి మాట్లాడుతూ పదవతరగతిలో పది పాయింట్లు సాధించే విద్యార్థులకు చెరో పదివేల రూపాయలు, అదేవిధంగా తిరుపతి వెళ్ళిరావడానికి ఫ్లయిట్ టికెట్ ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాప్రైవేట్స్కూల్‌అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్,టౌన్ ప్రెసిడెంట్ మాధవి,ట్రస్మా సభ్యులు రాములు, మల్లికార్జున్,హరినాథ్ గౌడ్,సురేందర్ గౌడ్, మోనచంద్, శ్రీనివాసులు, అథాహర్, అంబాజీ,మీనాక్షి ,వాగ్దేవి శివకుమార్ పాల్గున్నారు.

ధరణితో భూ సమస్యలు తీరేనా..?

ధరణి పోర్టల్ ప్రారంభంలోనే పురుడు పోసుకున్న భూ సమస్యలు. ఏండ్ల నుండి ఎదురుచూపులే. నేడు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం. రాష్ట్రంలోని ప్రజల యొక్క భూములు ఆస్తులు రిజిస్ట్రేషన్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చింది ప్రభుత్వం.ధరణి పోర్టల్.,సమీకృత భూ రికార్డులను తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ వ్యవసాయతర ఏర్పాటు చేసిన ప్రత్యేక పోర్టల్‌ధరణి పోర్టల్ ప్రత్యేకత.

నవతెలంగాణ- ఆత్మకూరు

రిజిస్ట్రేషన్ లోని లోసుగులు తొలగించి, భూమి,ఆస్తికి సంబ ంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్లో నిల్వ చేయడం. వారసత్వం ,సరళీకృతం చేయడం ,మొత్తం రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొద్దిగా నిమిషం లోనే పూర్తి అయ్యే విధంగా చేయడం ఈ పాస్ పుస్తకాలు భూమి యజమానికి అందించడం ఈ పోర్టల్ ప్రత్యేకత.లక్ష్యం., సురక్షితమైన ఇబ్బంది లేకుండా ప్రజలకు సేవలు చేయడం.ప్రధాన ఉద్దేశం. ప్రభుత్వంలో పారదర్శకంగా సామర్థ్యాన్ని పెంచడంతో పాటు భూమి రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు ,ఆస్తుల బదిలీ, జవాబు దారి తనం పెంచే కార్యక్రమం మొదలగు వాటికి కల్పించడం ప్రధాన ఉద్దేశం. ధరణి పోర్టల్ 29 ,అక్టోబర్ 20న అప్పటి ప్రభుత్వం ప్రారంభించారు. ప్రారంభించడానికి ముందు దాదాపు 90 రోజుల ముందు రికార్డుల పక్షాన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అప్పటి గ్రామ రెవెన్యూ అధికారులను సూచించారు. అయితే వారు సరి చేసే క్రమంలో పూర్తిగా చేయలేదు, మండలంలోని వివిధ గ్రామాలలో రికార్డులు ఒకరు , కాస్తూ లో మరొకరు ఉండటం, మరియు కొందరు రికార్డులో ఉన్న వారు చనిపోయిన తిరిగి వారసులకు మార్పులు చేసుకోక పోవడం. అదేవిధంగా అన్నదమ్ముల భాగ పరిష్కారాలు చేసుకోకుండా ఆస్తులు మాత్రం కాస్తూ చేసు కుంటూ ఉండడం. రికార్డులు మాత్రం కంప్యూటర్లో నమోదు చేసే ప్రక్రియలు సరి చేయకుండానే నమోదు చేయడం జరిగింది. అప్పటి గ్రామా అధికారులు పై అధికారుల ఒత్తిడితో సమయం లేనందున త్వరగా రికార్డులను సరి చేయకుండానే కంప్యూటర్లో తప్పుగా నమోదు రికార్డు కావడం జరిగింది. కొందరు రైతులు చనిపోయిన పట్టాదారు చనిపోయిన వారి వారసులు అందరూ గ్రామంలో లేకపోవడం ఇతర ప్రాంతాలలో నివాసం ఉండడంతో వారిని ఏకం చేసి సరి చేసే క్రమం అప్పట్లో రెవెన్యూ అధికారులు తీసుకోలేదు. మరి కొంతమంది రైతులు భూమి కొనుగోలు చేసిన డాక్యుమెంట్ ఉన్న భూమి కాస్తు చేసుకుంటూ ఉన్న భూమి రికార్డులో మాత్రం మార్చేసుకోలేదు, అదే విధంగా కొందరికి మార్పు చేసిన అమ్మిన వ్యక్తి పేరును రికార్డుల నుంచి తొలగించకపోవడం అట్టి వారు తిరిగి నమోదు ఆవడం తో భూ విస్తీర్ణం తేడా మొదలగు సమస్యలతో రైతులకు సతమత మవుతున్నారు. కొత్త పుస్తకాలు రావడం,దీనితో దీనికి తోడు రైతుబంధు సహాయాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టడంతో భూమిలో ఉన్న గుట్టలు ఎలాంటి వ్యవసాయానికి వినియోగం కాని భూములు కూడా వ్యవసాయ భూమిగా మారడం జరిగింది. పక్కన ఉన్న కొందరికి రైతులకు ఎక్కువ భూమి రావడం, మరి కొంతమందికి తక్కువగా రావడంతో భూమిని కొలవడానికి సరిచేయాలని కొత్త సమస్యలు పుట్టుకొచ్చాయి.ధరణి పోర్టల్ ప్రారంభించిన తర్వాత సరిచేయడానికి అవకాశాలు కల్పించిన కొన్నిటికి అవకాశం లేకపోవడం, సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఏ ళ్ళ తరబడి రైతులు కార్యాల యాలు తిరుగుతున్నారు. ప్రధాన సమస్యలు., ఒక సర్వే నంబర్లు గల భూమి మరికొంత సొంత రైతు మొత్తం ప్రభుత్వ భూమిగా నమోదు కావడం. నాకు రికార్డులలో అసైన్ భూమిని వారసత్వ భూమి మార్చిడి చేయకపోవడంతో అతి ప్రముఖ భూమిగా నమోదు కావడం. ఒకే సర్వే నెంబర్ కు ఎక్కువ మంది రైతులు సాగులో ఉన్న అందరికీ విస్తీర్ణంలో తేడాలు ఉండటం. కొన్ని సర్వే నంబర్లకు పాస్బుక్కులు మందులు కాలేకపోవడం. సర్వేయర్ల కొరతతో భూమిని కొలిచి నమోదు చేయకపోవడంతో సమస్య పరిష్కారానికి అధిక సమయం అవుతుంది. కొన్ని మార్పులను కలెక్టర్లకు ఇవ్వడంతో సమయం కేటాయింపులు,పరిష్కారంలో ఆలస్యం అవుతుంది. పరిసరాల మార్గాలు., మీరు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మళ్లీ మొదటికొచ్చిన కథ. ప్రతి మండల కేంద్రంలో పూర్వపు రికార్డులు భూ రికార్డులు ఉంటాయి. ప్రస్తుతం ఉన్న సమస్యను స్థానిక మండలంలోని పూర్వపు రికార్డులను పరిశీలించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సరి చేయాలని ఆదేశాలు రావడం. ప్రస్తుతమైన రికార్డులు భూ సమస్యలు తీరుతాయని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా భరత్ ప్రసాద్

- మరో రెండు రోజుల్లో ప్రకటించే అవకాశం



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. జడ్పిటిసిగా గెలిచి జెడ్పి చైర్పర్సన్ పదవిని ఆశించిన పోతుగంటి భరత్ ప్రసాద్ కు అవకాశం దక్కకుండా చేసిన నాయకులకు ఎంపీ టికెట్ రావడంతో సవాల్ విసిరినట్లు అయింది. ఉన్నత చదువులు చదివిన వాడు విజ్ఞానం కలిగిన వాడు ప్రసాద్ బరిలో నిలిస్తే ప్రజల మద్దతు సైతం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ పోతుగంటి రాములు తనయుడు, కల్వకుర్తి జడ్పిటిసి భరత్ ను ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు మొదటి నుంచి బంగారు శృతి ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. అనూహ్యంగా సిట్టింగ్ ఎంపీ రాములు తన కుమారుడు భరత్ తో కలిసి మూడు రోజుల క్రితం భారతీయ జనతా పార్టీలో చేరారు. యువకుడు అయిన భరత్ కు నాగర్ కర్నూలు స్థానం కేటాయించడం వల్ల పార్టీ బలోపేతం కావడంతో పాటు గెలవడానికి అన్ని అవకాశాలు ఉంటాయి అని భావించి పార్టీ అధిష్టానం భరత్ కు అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది.భరత్‌కు టికెట్ ఖరారు కావడంతో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అభ్యర్థిని ప్రకటించలేదు.ఈ స్థానం నుంచి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి శాంత కుమార్ టికెట్ కోసం గట్టిగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. అభ్యర్థి ఎంపిక ఇబ్బందికరంగా ఉండడంతో అధిష్టానం మొదటి జాబితాలో ఎంపిక చేయలేనట్టు తెలుస్తోంది. అత్యధికంగా జనాభా గలిగిన బీసీల నుంచి శాంతి కుమార్ బరిలో నిలిస్తే విజయావకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అధిష్టానం సైతం బీసీ సామాజిక వర్గానికి అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మహబూబ్‌నగర్ స్థానాన్ని ప్రకటించే అవకాశం ఉన్నప్పటికీ శాంతి కుమార్‌కు అవకాశం ఇవ్వాలని నియోజకవర్గమంతా కోరుతుండడంతో అధిష్టానం అభ్యర్థి ప్రకటన నిలిపివేసింది.మొత్తం పై ముగ్గురిలో అవకాశం ఎవరికి దక్కుతుందో అన్న అంశం రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ కలిగిస్తోంది"

నేటి నుంచి పల్స్ పోలియో

హన్వాడ : మండలంలో నేటి నుండి మూడు రోజులు పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందని మండల వైద్యాధికారి ప్రగతి తెలిపారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు (దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.

టీజీటీ ఉద్యోగానికి కస్తూరి కల్పన ఎంపిక

నవతెలంగాణ- ఉప్పునుంతల



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేప ట్టిన గురుకుల నియమాకాలలో ఉప్పునుం తల మండలంలోని జప్తి సదగోడు గ్రామానికి చెందిన కస్తూరి కల్పన టీజీటీ ఉద్యోగంలో ప్రతిభ కనబరిచి ఉద్యోగానికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. దీంతో గ్రామ పెద్దలు, కస్తూరి శ్రీహరి కుటుంబ సభ్యులు, గ్రామ యువ కులు ఆమెకు అభినందనలు తెలిపారు.

కల్వరాలలో నలుగురికి ప్రభుత్వ ఉద్యోగాలు

నవతెలంగాణ వీపనగండ్ల

మండల పరిధిలోనికల్వరాళ్ల గ్రామంలో నలుగురికి ప్రభుత్వ ఉద్యోగాలు రావడం జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన భరత్, డిగ్రీ లెక్చరర్ గా, రాము, జూనియర్ లెక్చరర్ గా అశ్విని చంద్రశేఖర్ , బంగారు హీరణ్ కుమార్ టీజీటీలుగా ఎంపికయ్యారు. గ్రామంలో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులు సాధించడం పట్ల గ్రామస్తులు బంధువులు స్నేహితులు అభినందించారు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో గ్రామం మండలంలో ముందుంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

నాలుగు పిల్లలకు జన్మనిచ్చిన మేక తల్లి..

- వింత చూస్తున్న గ్రామ ప్రజలు.

నవతెలంగాణ - ఊరుకొండ

ఓ మేక తల్లి.. ఈ కాన్పులో నాలుగు మేక పిల్లలకు జన్మనిచ్చిన సంఘటన ఊరుకొండ మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. నర్సంపల్లి మాజీ సర్పంచ్ గౌడ్ అన్నగారైన అంజయ్య గౌడ్ కు చెందిన ఓ మేక ఒకే కాన్పులో నాలుగు మేక పిల్లలకు జన్మనిచ్చిన సంఘటన తెలుసుకున్న గ్రామస్తులు చూసేందుకు బారులు తీరారు. నాలుగు మేగా పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్లు మేకల యజమాని అంజయ్య గౌడ్ తెలిపారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
వనపర్తి
ఆదివారం | మార్చి 03, 2024 | www.navatelangana.com

పేదలకు పట్టాలు పంపిణీ చేపట్టాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - ఆత్మకూర్



ఆమరచింత పట్టణంలోని దుంపు కుంటలో గత 18 నెలలుగా పేద లు గుడిసెలు వేసుకొని పోరా టం కొనసాగిస్తున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపి మండల నాయకులు వెంకటేష్ అజయ్ బుచ్చన్న అనంతయ్య పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ప్లాట్లలో లబ్ధి దారులతో కలిసి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాలయాపన చేసిందన్నారు. ప్రస్తుత కొత్త కాంగ్రెస్ ప్రభుత్వమైన వెంటనే స్పందించి పట్టాలు పంపిణీచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ నీ అమలు చేయాలని కోరారు.

వనపర్తి లో గృహ జ్యోతి జీరో బిల్ అమలు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి లో గృహజ్యోతి పథకం ప్రారంభమైందని శనివారం 33 వ వార్డులో టీఎస్ ఎస్పీడీసీఎల్ లైన్మెన్ సుదర్శన్ రెడ్డి సీనియర్ విలేకరి అయిన పోలిశెట్టి బాలకృష్ణ గృహానికి సంబంధించిన విద్యుత్ మీటర్ నెంబర్ 1543 మీటర్ను స్కాన్ చేశారు. 45 యూనిట్లు వాడినట్లు చూయించింది. గృహ జ్యోతి ఉచిత 200 యూనిట్ల లోపల వచ్చినందువల్ల ఆయనకు జీరో కరెంట్ బిల్ వచ్చింది జీరో బిల్ వచ్చినందువల్ల ఈ పథకం అమల్లోకి వచ్చిందని ఆయన అన్నారు.

ఎలెక్టోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధం

- కేంద్ర బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

నవతెలంగాణ - వనపర్తి

ఎలెక్టోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. సీపీఎం వనపర్తి జిల్లా కమిటీ సమావేశం సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ ఎలెక్టోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధమని, చట్ట వ్యతిరేకమని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు వాటి వివరాలను మార్చి 13 లోపు ఇవ్వాలని సుప్రీమ్ కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. వెంటనే చేసిన తప్పు దారి చేసుకోకుండా కుదిలించు ఎన్ని అక్రమా ల పై ద్ది గొప్ప తనం పోలేదని, తనను తాను కృష్ణుడిగా పోల్చుకొని ప్రధాని మంత్రి మాట్లాడటం విచారకరమన్నారు. తర్వాత ఆ కేసు కోర్టులో వేసిన సి పి ఎం పార్టీ కి ఎలెక్టోరల్ బాండ్స్ వచ్చాయని ఫేక్ న్యూస్ బిజెపి ప్రచారం మొదలు పెట్టిందన్నారు. పెట్టుబడిదారుల నుంచి వేల కోట్ల రూపాయలు బిజెపి పార్టీకి వసూలు చేసుకొని వారి కనుగుణంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు చేస్తూ ప్రజాధనాన్ని అప్పనంగా పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం మంచిది కాదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగం అని వాగ్దానం చేసిన బీజేపీ నేటి వరకు నిరుద్యోగుల వైపు ఆలోచించకుండా మోసం చేసిందన్నారు. ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా రాతపూర్వకమైన హామీలు ఇవ్వాలని గత ఎన్నో రోజులుగా ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తుంటే వారితో నామమాత్ర చర్చలు జరుపుతు కాలయాపన చేస్తుందన్నారు. పోలీసులు లాఠీ చార్జీల్లో ఇద్దరు రైతులు బలి అయ్యారన్నారు. కాబట్టి రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ పార్టీని లోక్‌సభ ఎన్నికల్లో బొంద పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, డి బాల్ రెడ్డి, లక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు ఎం రాజు, ఆర్ ఎన్ రమేష్, ఎస్ రాజు, వెంకటేష్, జిల్లా నాయకులు అజయ్, నిక్సన్, సాయి లీల తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఫ్రూట్స్ వెజిటేబుల్స్ డే

నవతెలంగాణ - పెద్దెముల్



పెద్దెముల్ పురపాలక కేంద్రంలోని కృష్ణవేణి హై స్కూల్ ప్రీ ప్రైమరీ సంబంధించిన విద్యార్థిని విద్యార్థులకు శనివారం ఫ్రూట్స్, వెజిటేబుల్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రధానో పాధ్యాయులు ఎం రాఘవేందర్ గౌడ్ ఉపాధ్యాయులు కాశీ విశ్వనాథ్, రవికుమార్, ఫరూక్, హరీష్, వెంకటేష్, గౌరీసినేశ్, తిరుమలేష్ ఉపాధ్యాయులు పద్మ, శశికళ, సుమిత్ర, తేజ, మహాలక్ష్మి, జ్యోతి, లీలా బాయి, తదితర అధ్యాపకబృందం పాల్గొనడం జరిగింది.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవ తెలంగాణ - వీపనగండ్ల



మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను జరుపుకున్నారు. డీఈఓగా లిఖిత ఎంఈఓ గా అలకనంద హెచ్ఎంగా శివ విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్య ను బోధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ గౌడ్ ఉపాధ్యాయురాలు సంధ్య రాణి, అలివేలమ్మ, పద్మజ తదితరులు పాల్గొన్నారు

మండల మైనార్టీ నూతన కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో శనివారం రోడ్డు భవనాల అతిథి గృహం దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల మైనార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సందర్భంగా మండల అధ్యక్షులుగా హుస్సేన్ మియా పట్టణ అధ్యక్షులుగా ఎండి జబ్బార్, పట్టణ యూత్ అధ్యక్షులుగా ఎండి రఫీక్, ఎక్స్‌ఆఫీషియో ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా ,జిల్లా నాయకులు గంగాధర్ గౌడ్, నియోజకవర్గ నాయకులు తులసి రాజు ,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఆధార్ కిట్లపై కోఆర్డినేటర్లకు డాటా ఆపరేటర్లకు శిక్షణ



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాలోని ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ డాటా ఆపరేటర్లకు ఆధార్ కిట్లపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ మండలాల లోని ఎంఐఎస్ డాటా ఎంట్రీ ఆపరేటర్లు సమగ్ర శిక్షలు కీలకంగా కీలక భూమిక పోషిస్తారని వివిధ కార్యక్రమాలు విజయవంతం చేయడానికి సకాలంలో రిపోర్టులు అందజేయడానికి మండల ప్లానింగ్ లేదు యొక్క కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమానికి స్టేట్ టెక్నికల్ పర్సన్ నరేందర్,జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ శేఖర్ ,ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ఎఎంసి తిరుపతిరెడ్డి సీఎంవో యుగంధర్ రావు, ఏపీఓ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ చైర్మన్ పదవి స్థానికులకు ఇవ్వాలి

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని ఆత్మకూరు మండల నాయకులకు ఇవ్వాలని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని రోడ్డు భవనాల అతిథి గృహం దగ్గర కాంగ్రెస్ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..గతంలో నర్వ మండలంలోని వారికి రెండుసార్లు ఈ పదవి ఇచ్చారు. ఈసారి ఆత్మకూరు మండలానికి కేటాయించాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్ గౌడ్, నియోజకవర్గ నాయకులు తులసిరాజు, ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా, టాకి ఆంజనేయులు, జూరాల మహమూద్, ఆరేపల్లి మహిమూద్ బాలకృష్ణాపురం మహమ్మద్, పాల్గొన్నారు.

'ధరణి'భూ సమస్యల పరిష్కార వైపు : తహసీల్దార్

నవతెలంగాణ చిన్నంబావి

పేరు తప్పు ఉన్న సర్వే నెంబర్లు లేని పరిష్కారం కొరకు ప్రభుత్వం అవకాశమిచ్చిందని అవిదిధంగా దరఖాస్తుల పరిష్కారానికి సర్కారు శ్రీకారం చుట్టిందని తహసిల్దార్ ఇక్బాల్ అన్నారు.మార్చి1 నుండి 9వ తేదీ వరకు కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్ తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక బృందాలు వ్యవసాయ అధికారులు, డిటీలు, సర్వేయర్లు, సిబ్బందితో ఏర్పాటు చేసి,మాన్యువల్ లేదా గ్రామాల వారీగా దరఖాస్తుల పరిశీలన చేసిఇన్ని రికార్డుల పరిశీలన అనంతరం తహసిల్దార్ స్థాయిలోనే నివేదిక ధరణిపోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న మండల స్థాయిలోని 201 దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ ప్రారంభించిన ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. శుక్రవారం (మార్చి 1) నుండి ఈనెల 9వ తేదీ వరకు ఈ దరఖాస్తుల పరిష్కారం కొరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. పెండింగ్‌లో ఉన్న సుమారు 201 దరఖాస్తులను పరిష్కరించాలని నిర్ణయించింది. ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహణ కోసం భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) నవీన్‌మిట్టల్ గురువారం మార్గదర్శకాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు పర్యవేక్షణలో పర్యటించి చూసి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్రంలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో 'ధరణి'దరఖాస్తుల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. ఇందుకోసం జిల్లా కలెక్టర్లు తహసీల్ కార్యాలయ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారని తెలిపారు

పరీక్షా కేంద్రాల్లో కలెక్టర్ పరిశీలన

వనపర్తి : వనపర్తి జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శనివారం పానగల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు, ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ వెంకటేష్ ని అడిగి ప్రశ్నించగా...ఆయన స్పందిస్తూ 78 మంది విద్యార్థులకు గాను ఎవరూ గైర్హాజర్ కాలేదని చెప్పారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మిక సందర్శన పానగల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం జరుగుతుండడంతో కలెక్టర్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. మధ్యాహ్న భోజన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ వెంట ఉన్నారు. ఉన్నారు.



ఘనంగా శ్రీపాదరావు జయంతి



నవ తెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంలో ని కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 83వ జయంతి వేడుకలను రెవెన్యూ అధికారులు జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి తాసిల్దార్ వరలక్ష్మి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు స్పీకర్ గా చేసిన సేవలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ మూర్తి, ఆర్ ఐ కురుమూర్తి, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్లు, దశరథం, రాము, కార్యాలయ సిబ్బంది బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాసభలు జయప్రదం చేయండి: సీపీఐ(ఎంఎల్)

నవతెలంగాణ - ఆత్మకూరు

ఖమ్మం పట్టణంలో జరుగు మహాసభలు జయప్రదం చేయాలని సీతయ్య ఎమ్మెల్యే నాయకులు కోరారు శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మకూర్ మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి, నందిమల్ల ఎంపిటిసి సి హనుమంతుతో మాట్లాడుతూ విప్లవోద్యమ గమనంలో ఒక ముందడుగు మూడు విప్లవ పార్టీలు కలిసి ఒక పార్టీగా ఆవిర్భ విస్తున్నాయి. సిద్ధాంత, రాద్ధాంత దారుల్లో ఎన్నో సంస్థలు ఉన్నా విప్లవోద్యమ బాటను, చేతుల పొందిన లేక అనేక మంది ఎంతో తండ్రుల పడుతున్నారు. బలమైన విప్లవోద్యమం, ఆదరణయైన " మార్గదర్శకత్వంలో బలమైన పార్టీ కావాలని ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా, భాస్కర్ నంది, సంతోష్ రాజా నేతృత్వాన కొనసాగి అస్సాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలలో పనిచేస్తున్న పీసీసీ సీపీఐ (ఎం.ఎల్), అలానే 12 రాష్ట్రాలలో కార్మిక, రైతు ఉద్యమాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం.ఎల్.) రెవల్యూషనరీ ఇనిషియేటివ్ అనే మూడు విప్లవ సంస్థలు కలిసి ఒకే పార్టీగా ఏర్పడాలని నిర్ణయించుకున్నాయన్నారు. యూనిటీ కాన్ఫరెన్స్ 2024 మార్చి 3, 4, 5 తేదీలలో ఖమ్మంలో జరుగుతున్నాయి. మార్చి 3 న సాయంకాలం 3 గంటలకు ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్. కళాశాల నుండి పెవిలియన్ గ్రౌండ్ దాకా వేలాది మందితో భారీ ప్రదర్శన గ్రేట్ మార్చ్ నిర్వహించనున్నాయి.వనపర్తి జిల్లాలోని పార్టీ కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని రేపు జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్. మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ప్రసాద్, రాజన్న, సి రాజు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం

నవతెలంగాణ - ఆత్మకూర్



ఆత్మకూరు మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన టి.లోకేష్, తండ్రి టి.రాజు (18) సంవత్సరాలు, ఇంటర్ వరకు చదివి మానివేసిన లోకేష్ గత గురువారం రోజు గోర్లను మేపడం కోసం అడవికి వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు, గత రెండు రోజుల నుండి బంధువుల వివిధ ప్రాంతాలలో కనిపించడం లేదని వారు తెలిపారు. ..ఇట్టి విషయమై ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు వారి పేర్కొన్నారు.

'కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు వద్దు'

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని నంది హిల్స్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీర్ల చందర్ , మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం లో ప్రజాశక్తి సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లాల చిన్నారెడ్డి రాజకీయ కోణంలో జరుగుతున్న టువంటి వాటిని పార్టీ అధిష్ఠానానికి తెలియ జేయడానికి ఈ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రణాళిక సంఘం ఉపా ధ్యక్షులుగా కేబినెట్ హోదా పదవి ఇచ్చిన తర్వాత వనపర్తి నియోజకవర్గంలో చిన్నారెడ్డి ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకుంటూ ఇప్పుడు ఉన్నటువంటి ఎమ్మెల్యే మేఘారెడ్డిని మరిచి పోతున్నారని ఆయన అన్నారు రాజకీయ కక్షపూరితంగా ముందుకు పోతున్నాడని ఇది మంచిది కాదని గత పది సంవ త్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం లేనప్పుడు ఎందరికో వారసత ఒకరికి ఒకరు తోడై కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే పార్టీ అభివృద్ధి కొరకు కష్ట కాలంలో అందరూ పార్టీ కొరకు పనిచేసే అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో కష్ట పడ్డామని కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నోళ్ళ వాలాపాటి ఉన్నారని అందరికీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి సమ న్యాయం చేయాలన్నారు. కానీ ఒంటెద్దు పోకడ పోక తన కక్షపూరిత రాజకీయాలు చేయకండి అయిన అన్నారు.వనపర్తి నియోజ కవర్గం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా లేదా అని కార్యకర్తలు ఆలోచనలు పద్దారని ఆయన అన్నారు మాజీ మంత్రి చిన్నారెడ్డి 35 సంవత్సరాలుగా రాజకీయ సేవలు చేసినం దుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ఆయ నకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపు తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కేంద్రంలో మీకు మంచి పేరు ఉందని గతంలో బీఆర్ఎస్ లో ఉండే నాయకులు నిన్ను ఎంతో ఇబ్బందులకు గురిచేసిన మేము నీకు అండగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో లక్కాకుల సతీష్ కౌన్సిలర్స్ బి వెంకటేష్ బ్రహ్మ చారి సత్యం, జయసుద మధు గౌడ్, సుమిత్ర ,యాదగిరి, విజయ్ నారాయణ బండారు రాధాకృష్ణ ,మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి ,మస్సెంకొండ రఘు యాదవ్, పిడి, జయనందం, తిరుపతయ్య శ్రీనివాసులు, చంద్రయ్య, లీలపోగు శ్రీను, ఏ సురేష్ ,కిరణ్ ,శశాంక్ ,సాగర్ ,శేఖర్ రెడ్డి ,వినోద్ ,ఆలీఫ్ ,అస్లం మన్సూర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహా పడిపూజ



ఆత్మకూరు; ఆత్మకూరు పట్టణంలోని శ్రీ బాల బ్రహ్మేశ్వర దేవాలయం దగ్గర శివ స్వాములకు ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భిక్ష మహా అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి శివ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

- ఐదేళ్ల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలి
- డిప్యూటీ డీఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాసులు



వనపర్తి : పోలియో రహిత సమాజం ను కొనసాగించేందుకు తల్లిదండ్రులు అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాసులు సూచించారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, నర్సింగ్ కళాశాల విద్యార్థులతో పోలియో చుక్కలపై అవగా హన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీని డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ శ్రీనివాసులు జెండాఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పరిమళ,మాస్ మీడియా అధికారి చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మధు,బాలస్వామి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్ జీ, సూపర్వైజర్లు హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వీపనగండ్ల : పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల డాక్టర్ వంశీకృష్ణ ,డాక్టర్ రాజశేఖర్ ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.

ఇంటి పన్ను చెల్లింపు పై సబ్సిడీ

అవకాశం : కమిషనర్

ఆత్మకూరు:ఆత్మకూరు మున్సి పాలిటీ పరిధిలోని ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీ ఓ .ఆర్ టి నంబరు 101,తేదీ 27 .2 .24, ప్రకారం ఆర్థిక సంవత్సరం 2022 23 వరకు పాత ఆస్తి పన్ను బకా యిల పై 90 శాతం వడ్డీ మాఫీ చేస్తూ ,వడ్డీలో 10 శాతం ఆస్తి పన్ను బకాయిలు చెల్లింపును అవకాశం ఇచ్చిందారు. కావున ఇట్టి అవకాశాన్ని మున్సిపల్ ప్రజలు వినియోగించు కోవాలని ఒక ప్రకటనలో కోరారు. అదేవిధంగా ఆస్తి పన్ను చెల్లించని వారిపై తగు చర్యలు తీసుకోబడునని ఆయన పేర్కొన్నారు.

భర్త, కొడుకును కోల్పోయాను : బాధితురాలు

నవతెలంగాణ రూరల్:జనవరి 14న వనపర్తి జిల్లా కేంద్రంలోని 21 వార్డుకు చెందిన గంధం రత్నమ్మ భర్త కిషన్, కొడుకు రిషికేష్ వనపర్తి నల్ల చెరువులో పడి చనిపోయినారు వీరిద్దరూ చనిపోవడం వల్ల ఆ ఇంటిని పోషించేటటు వంటి వ్యక్తులే చని పోయినందు వల్ల రత్నమ్మకు కుటుం బం పోషణ భారంగా మారింది వీరి ఆకాల మరణం వలన ఆమె యొక్క లేని స్థితిలో ఉంది ఆమె యొక్క కుటుంబ పోషణ తీవ్ర ఇబ్బం దులలో గడుపుట పరిసర ప్రాంతాల వారందరూ గుమనిస్తూనే ఉన్నారు వారి బాధలు చూడలేక కాంగ్రెసు నాయకులు వారి కుటుంబీకులు కలిసి శనివారం నాడు వన పర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దగ్గరికి వెళ్లి ఆమె గురించి వివరించారు. దానికి ఎమ్మెల్యే స్పందించి కలెక్టర్ తో మాట్లాడి స్పెషల్ గ్రాండ్ కింద ఏదైనా ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని రకాల సంక్షేమ పథకాలు వచ్చే విధంగా కలెక్టర్ తో నేను స్వయంగా మాట్లాడి సహాయం చేస్తానని ఆమెకు హామీ ఇచ్చారు. అందుకు ఆమె ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు ఆమె వెంట వచ్చిన వారు ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు దళిత బహుజన నాయకులు కల్వర్టు వెంకటేష్, డీఎస్పీ నాయకులు బంకలి ఆంజనేయులు లోక్‌సత్తా నాయకులు రాములు లోక్‌సత్తా మేస్త్రీ రామచంద్ర,రవి తదితరులు ఉన్నారు

వనపర్తిలో రెండు గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలి

వనపర్తి రూరల్:వనపర్తి జిల్లా కేంద్రంలో గత కొన్ని దశాబ్దాల నుండి శంకర్ గంజ్ లో గ్రంథాలయం ఏర్పాటు చేసి నడుపుతుండేవారని కొంతకాలం క్రితం ప్రభుత్వం రాజీవ్ చౌక్ లో కొత్తగా జిల్లా గ్రంథాలయం మంజూరు చేసి నిర్మించి ప్రారంభించారు. ఐదుగురు సిబ్బందితో పాత భవనంలో కొత్త భవనంలో రెండింటిలో నడుపుతుండేవారు ఈ మధ్యకాలంలో అధికారులు పాత గ్రంథాలయం మూసేశారు దీని కోసం మేధావులు పోరాట సభ్యులు వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే ఆయన స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రెండు గ్రంథాలయాలు నడపాలని ఏదైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తెస్తే వెంటనే సమస్యలు పరిష్కరించి సహకరిస్తానని ఆయన అన్నారు మన ప్రాంతం మెదటి నుంచి విద్యలు ముందు ఉండటం వలన విద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసుకుంటానని అధికారులతో మాట్లాడి కావాల్సిన ఏర్పాట్లతో పాటు ఉద్యోగాలకు సిద్ధమయ్యే వారికి మెటీరియల్ కూడా సమకూర్చుతానని ఆయన హామీ ఇచ్చారు ఆయనకు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎస్సీ, ఎస్టీ %c% మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు జనజ్వాల పల్ల శంకర్ గౌడ్ బందారి శ్రీనివాసులు నారాయణరెడ్డి కల్వార్టు వెంకటేష్ మేస్త్రీ రాములు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు



3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | మార్చి 03, 2024 | www.navatelangana.com

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

తిమ్మాజిపేట మండల కేంద్రంలో వున్నా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్ రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా కొన సాగుతున్నాయి.132 విద్యార్థుల గాను130 మంది విద్యార్థులు హాజరుకాగా ఇద్దరు విద్యార్థులు గైహాజరైనట్లు కళాశాల చీఫ్ సూపరింటెంట్ వెంకన్న తెలిపారు. విద్యార్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకుని పరీక్షలు రాశారు.

సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

నవతెలంగాణ - ఊరుకొండ



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో 50 లక్షల సిసి రోడ్డు పనులు మాదారం గ్రామానికి తీసుకువచ్చి గ్రామాభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శనివారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో 50 లక్షల రూపాయల సిసి రోడ్డు పనులు మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి, ప్రత్యేక అధికారులు, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కోడనాగుల వాసికి డాక్టరేట్



నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని కొండనాగుల గ్రామానికి చెందిన దాసరి మౌలాలి హిందీలో డాక్టరేట్ సాధించి టిజిటి గురుకుల హిందీ ఉద్యోగానికి ఎంపికైనట్లు తెలిపారు. వరకు చదివి ఉస్మానియా యూనివర్సిటీ లో డాక్టరేట్ అందుకున్నాడు. తల్లి దండ్రులు నిరక్షరాస్యులు. తన సొంత గ్రామములోనే డిగ్రీ వరకు పూర్తి చేసి కాకతీయా యూనివర్శిసిటీ లో పీజీ చదివి ఆ తర్వాత మహాత్మా గాంధి యూనివర్శిటీలో పూర్తి చేశాడు. ప్రస్తుతం ఉస్మానియ యునివర్సిసిటిలోని నిజాం కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా 2015 నుండి విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులు మరియు బంధు మిత్రులకు ధన్యవాదములు తెలిపారు. గ్రామంలోని బందువులు, మిత్రులు, గ్రామ ప్రజలందరు. హర్షం వ్యక్తం చేస్తు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

శివ స్వాములకు పండ్ల పంపిణీ

నవతెలంగాణ- బిజినేపల్లి



మహాశివరాత్రి పర్వదినం పురస్కరి ంచుకుని కాలినడకన, వాహనాలలో వెళ్తున్న శివ స్వా ములకు , శివ భక్తులకు, మండల కేంద్రంలో శనివారం మం డల యువత సభ్యులచే ఏర్పా టు చేసిన శిబిరంలో స్వాములకు పండ్లు, అల్పాహారం అందిస్తూ పంపిణీ కార్యక్రమాన్ని కి ముఖ్య అతథిగా బిజినేపల్లి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నాగ శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువత శివస్వాములకు సేవలు చేయడం అభినంద నీయమన్నారు. భక్తి మార్గంలో నడవాలని, యువత సేవా సత్ ప్రవర్తన కలిగి ఉండడం,సామాజిక సేవలో యువత ఉండడం , కాలినడకన వెళ్లే భక్తులకు సేవ చేయడం పుణ్యఫలితం దక్కుతుందన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో యువత అత్యధికంగాపాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి,నరేందర్ రెడ్డి యుగేందర్ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్,శ్రీశైలం,నరేష్,ఉపేందర్ రెడ్డి యువత సభ్యులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా తలసాని అనిల్ రెడ్డి..

నవతెలంగాణ - ఊరుకొండ



బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి జకినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అండగా నిలబడుతున్నారని కాంగ్రెస్ మండల నాయకులు శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన వెంకటాపురం లక్ష్మయ్య(60) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం రాచాలపల్లి కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి ద్వారా తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ.. రాచాలపల్లి పిఏసీఎస్ డైరెక్టర్ మాడ్గుల వెంకటయ్య ద్వారా మృతుని కుమారులైన మల్లేష్ మరియు శ్రీను లకు 5వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో మృతి చెందిన లక్ష్మయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలనే మంచి ఉద్దేశంతో తోటి కులస్తులైన వాల్మీకి సంఘం సభ్యులు తమ వంతు సహాయంగా మృతుని కుమారులకు 15వేలు ఆర్థిక సాయం అందజేశారు. రాచాలపల్లి వాల్మీకి సంఘం సభ్యులు అందరూ స్వయంగా పాల్గొని మృత్తునికి తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతు కుటుంబ సభ్యులకు మానసిక ధైర్యం నింపారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు నరేష్ యాదవ్, మాడ్గుల సురేష్, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ - తిమ్మాజిపేట



మండలంలోని రాళ్లచెరువు తండాలో శనివారం యుపియస్ పాఠ శాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలను చక్కగా బోధిం చారు. కలెక్టర్‌గా ఆర్ మనీషా డిఇఓగా ఎం కళ్యాణ్ మండల విద్యాధికారిగా ఎస్ నందిని పాఠశాల ప్రధానో పాధ్యా యులుగా ఎస్ గీత మరి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులు వారి విధులను చక్కగా నిర్వహించరు. అనంతరం ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ప్రధానోపాధ్యాయులు వి.సుధీర్ పాఠశాల ఉపాధ్యాయులు రఘు జంపుల, ఉషశ్రీ, డానింగ్ టన్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి:మండల పరిధిలోని చేన్నపురావుపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా విద్యార్థిని విద్యార్థులుస్వయం పరిపాలన దినోత్సవంను జరుపుకున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజ నేయులు ఒక ప్రకటనలో తెలిపారు. స్వయం పరిపాలన దినోత్సవం సంద ర్భంగా విద్యార్థులు స్వయంగా ఉపాధ్యాయ తోటి విద్యార్థులకు బోధించారని ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయులుగా కల్పన, ఎంఈఓగా లోకేష్, ఉపా ధ్యాయులుగా విద్యార్థులు చక్కటి ప్రదర్శనలు ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా వరప్రసాద్ హాజరైనారని. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం. ఆంజనేయులు,ఉపాధ్యాయులు.లక్ష్మీపతి, శిరీష, లోకేశ్వరి, స్వప్న, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని నారాయణ పల్లి పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయు లై తోటి విద్యార్థులకు చక్కటి ప్రతిభతో బోధన చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు తెలిపారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల, డీఈఓగా కె శివలీల, ఎంఈఓగా ఎన్ హర్షిత్, హెచ్‌ఎం గా ఏ మల్లీశ్వరి లు ఉపాధ్యాయులుగా మల్లీశ్వర్ ఉపాధ్యాయుల తమ తమ వృత్తులను చక్కగా నిర్వహించారని తోటి విద్యార్థులకు విద్యాబోధన కూడా వారికున్న పరిజ్ఞానంతో బోధన చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్ తనిఖీ

నవతెలంగాణ - ఉప్పునుంతల



ఉప్పునుంతల మండల రెవెన్యూ కార్యాలయం అధికారి రెవెన్యూ ఇన్స్పెక్టర్ శనివారం లక్ష్మాపూర్ గ్రామంలో విధి నిర్వహణలో భాగంగా అంగన్వాడి సెంటర్ ను సందర్శించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కు చేరుకొని బడి పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడి వారితోపాటు కలిసి పాఠశాలలో ఏర్పాటుచేసిన రాగి జావా తాగి సంతోషాన్ని వ్యక్తం చేశారు. బడి పిల్లలు వ్యవసాయ పనులకు దూరంగా ఉండి పాఠశాలకు దగ్గరై మీ జీవితానికి తొలిమెట్టుగా ఇప్పటినుంచి క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన జీపీ కార్మికుని కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం దేవుని తిరుమలాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీలో వాటర్ మెనుగా పనిచేస్తున్న సుధాకర్ ఈరోజు ఉదయం ఆరున్నర గంటల ప్రాంతంలో వాటర్ ట్యాంక్ లో పడి ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది అతని శవాన్ని జిల్లా జనరల్ ఆస్పత్రి కి తీసుకురాగా మృతదేహాన్ని సందర్శించి అతని కుటుంబానికి 10 లక్షల సహాయం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరు శ్రీనివాసులు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 11757 గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 50 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులకు కనీస భద్రత ప్రమాణాలు లేకుండా విధులు నిర్వహిస్తున్నారని దీని మూలంగా కార్మికులు అనేక రకాలుగా ప్రమాదాల గురవుతూ తమ జీవితాలను కోల్పోతున్నారని వారన్నారు గ్రామాలను పట్టణాలను శుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం ఎలాంటి భద్రత ప్రమాణాలు సౌకర్యాలు కల్పించకుండా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులతో వెట్టి చాకిరి చేయించిందని వారు అన్నారు సమస్యల పరిష్కారం కోసం గతంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పోరాటం నిర్వహించిన ప్రభుత్వ స్పందించకుండా కేవలం తూతూ మంత్రంగా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదని వారు అన్నారు. కొత్త ప్రభుత్వమైన కార్మికులకు భద్రత ప్రమాణాలు పాటించే విధంగా నిధులు కేటాయించి వాటి అమలు కోసం అధికారులు కృషి చేయాలనివారు డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కార్మికులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని వారి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వెంకటయ్య కృష్ణయ్య బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ కుటుంబానికి 20 లక్షల ఇవ్వాలి: ఈశ్వర్

పెద్దకొత్తపల్లి : దేవుని తిర్లాపురం గ్రామంలో ప్రమాదవశత్తు మృతి చెందిన వాటర్ మెన్ సుధాకర్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియన్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మండలం దేవుని తిర్లాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న వాటర్ మ్యాన్ సుధాకర్ ప్రమాదవశాత్తు మంచినీటిట్యాంక్ లో పడి చని పోవడం జరిగింది. విషయం తెలిసిన జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు ఈశ్వర్, సిఐటియు నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు గ్రామానికి వెళ్లి కుటు ంబాన్ని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదం ఎలా జరిగిందన్న విషయాన్ని తెలుసు కొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ స్పెషల్ అధికారి లక్ష్మణ్ నాయక్ తో మాట్లాడి దహన సంస్కారాల కోసం పదివేల రూపాయలు ఇప్పించడం జరిగింది. గ్రామపంచాయతీ వాటర్ మెన్ సుధాకర్ కుటుంబం చాలా పేదరికైనటువంటి కుటుంబం మనీ మృతునికి భార్య ముగ్గురు కుమారులు ఉన్నారని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం మల్లేష్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఇంద్రకంటి బాలస్వామి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజేందర్, రవి, కురుమయ్య, నాగమ్మ, కమలమ్మ, సాలమ్మ ఎల్లమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగా లో పనిచేసే కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



ప్రైవేట్ రంగ లో పనిచేసే కార్మికులందరికీ సంక్షేమ బోర్డుకి ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో శనివారం సాతాపూర్ గ్రామంలో వివిధ రంగాల పనిచేసే డ్రైవర్ల సమావే శాన్ని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు ఈశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ రవాణా రంగలో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికులకు ఇన్సూరెన్స్ ఫిట్నెస్ ప్రభుత్వమే భరించాలి. మహిళలకు ఉచిత ఫ్రీ బస్సు ద్వారా నష్టపోతున్న డ్రైవర్లకు, అలాగే గీత, చేనేత, బీడీ కార్మికులకు ఇస్తున్నట్లుగా వీరికి జీవన భృతి 4500 నెలకు ఇవ్వాలి. ఇప్పటికే భారత దేశంలో దాదాపు 30 శాతం సరుకు రవాణా డ్రైవర్ల కొరత ఉంది. రోడ్డు రవాణా రంగం ముఖ్యంగా ట్రక్కు విభాగం తీవ్ర సంక్షోభంలో ఉంది. ఈ తరుణంలో భారీ శిక్షలు మరియు జరిమానాలు రోడ్డు రవాణా రంగాన్ని మరింత నాశనం చేశాయి, కాబట్టి రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి శంకర్. సాతాపూర్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు నిరంజన్. కార్యదర్శి బొజ్జన్న, ఉపాధ్యక్షులు రవికుమార్, రమేష్ సహాయ కార్యదర్శి, శివకుమార్ కోశాధికారి, సభ్యులు వెంకటస్వామి పాండు, వివిధ. రంగాల డ్రైవర్స్ పాల్గొన్నారు.

మల్లురవి ని ఎంపీ అభ్యర్థిగా ప్రకటించాలి



కోడేరు : డా.మల్లు రవినే ఎంపీ అభ్యర్థిగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బహదూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలే శిరోధార్యంగా, సమాజం పట్ల సంపూర్ణ అవగాహనతో, కుల మత బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలు రాజకీయంగా , సామాజికంగా , ఆర్థికంగా ఎదగాలని కోరుకొనే వ్యక్తి , కాంగ్రెస్ పార్టీతోనే సమాజానికి మేలు జరుగుతుంది అని నమ్మిన వ్యక్తి మల్లు రవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె శాంతయ్య, మాజీ ఎంపీపీ లక్ష్మయ్య, పూలే అంబేద్కర్ జాతర రాష్ట్ర నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : పార్లమెంట్ ఎన్నికలలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి తీవ్ర పోటీ నెలకొని ఉందని అట్టి పోటీలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీటును కైవసం చేసుకోవాలంటే మాజీ పార్లమెంటు సభ్యుడు టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవి కే ప్రజల మద్దతు ఉందని తాను స్వయంగా నిర్వహించిన ఒక సర్వే ఆధారంగా నిర్ధారణ అయిందని టిపిసిసి డాక్టర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య విలేకరుల సమావేశంలో అన్నారు.పార్టీలతో సంబంధం లేకుండా మల్లు రవి గెలుపు కోసం కృషి చేసే ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు నాయకులు ఉన్నారని డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టి పెద్ద వెంకటేష్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

నాగర్‌కర్నూల్ డెస్క్ : మల్లు రవికి నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించాలని పదర మండల కేంద్రంలోని ఉడిమిళ్ళ కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి, కాంగ్రెస్ సిద్ధాంతాలే శిరో ధైర్యంగా సమాజం పట్ల సంపూర్ణ అవగాహనతో, కుల మత భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని కోరుకునే వ్యక్తి కాంగ్రెస్తోనే సమాజానికి మేలు జరుగుతుందని నమ్మిన వ్యక్తి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా అండగా ఉండే డాక్టర్ మల్లురవిని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఉడిమిళ్ళ కో ఆప్షన్ నెంబర్ రఫీ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నాగిరెడ్డి, నాయకులు రామాంజనేయులు, సత్యం, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, పరమేష్ తదితరులు ఉన్నారు.

ఊరుకొండ : సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలే శిరోధాన్యంగా సమాజం పట్ల సంపూర్ణ అవగాహనతో కులమత బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని కోరుకునే వ్యక్తి పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి గారికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని జడ్చర్ల యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ దార బంగారయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ పార్టీతోనే సమాజానికి మేలు జరుగుతుందని నమ్మిన వ్యక్తి డాక్టర్ మల్లు రవి పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీకి ఎల్లవేళలా తోడ్పాటుని అందించిన వ్యక్తి ఎంపీగా పనిచేసిన అనుభవం మరియు ఒకసారి ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఐదు నియోజకవర్గాల్లో గెలిపించేందుకు కృషి చేసిన డాక్టర్ మల్లురవి గారికే నాగర్ కర్నూల్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలని జడ్చర్ల యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ దార బంగారయ్య. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కోరారు.



పల్స్ పోలియోపై అవగాహన

బిజినేపల్లి : మండలంలోని పాలెం గ్రామంలోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గ్రామ పురవీధుల గుండా పల్స్ పోలియో గురించి అవగాహన తెలియజేస్తూ రేపు జరగబోయే పోలియో చుక్కలను ఆదివారం జయప్రదం చేయాలని విద్యార్థిని విద్యార్థు లచే స్లోగన్స్ ఇచ్చారు.కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బాదం రాజేశ్వర్ హెల్త్ అసిస్టెంట్ కే గోవర్ధన్ ఏఎన్ఎం గజవర్ధనమ్మ, ఆశా వర్కర్లు వరలక్ష్మి ,శమేం జయమ్మ, పార్వతి విజయ లీల పాల్గొన్నారు.

కందనూలు:నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్ మైదానంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీనీ ఇమ్యునైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్ శనివారం శనివారం ప్రారంభించారు.కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్,. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ ప్రోగ్రామ్ అధికారి డా. కృష్ణ మోహన్, వైద్య అధికారి డా నారాయణ స్వామి, డా. నీరజ్, మస్ మీడియా అధికారి నర్సింహ, రెడ్ క్రాస్ సెక్రటరీ రమేష్ రెడ్డి, జిల్లా వాక్సిన్ స్టోర్స్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణా అధికారి కేశవులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల గ్రామాలలో ఆది వారం జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి డాక్టర్ బిక్కు నాయక్, డాక్టర్ శివ లీల తెలిపారు. ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన ర్యాలీ, సిబ్బందికి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ సిబ్బంది సిహెచ్ఓ అశోక్ ప్రసాద్, ఓ శ్రీను, మధు నాయక్ ,ప్రభావతి ,జోన్స్ ఫార్మసిస్ట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



బిజినేపల్లి :నాగర్ కర్నూల్ జిల్లాలో ఈనెల3న ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పోలియో కార్యక్రమాన్ని పిల్లల తల్లిదండ్రులు వినియోగించుకొని, విజయవంతం చేయాలని ఉపజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏం.వెంకట్ దాస్ అన్నారు.శనివారం బిజినేపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి,బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్వయంగా పోలియో ఏర్పాట్లను పరిశీ లించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఏం.శివకుమార్,డాక్టర్ మేఘన,అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్ శ్రీనివాస్,హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాడూర్ : మండల కేంద్రము లో మెడికల్ ఆఫీసర్ డా కృష్ణయ్య పర్యవేక్షణ లో. వైద్య సిబ్బంది మరియు ఆశ కార్యా కర్తలు విద్యార్థుతో పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డా కృష్ణయ్య ,డా సంతోష్ అభిరామ్ అహ్మద్ అలి ఉపాధ్యాయుడు అనిల్ సూపర్ వైజర్లు జ్యోతీ రమాదేవి మాధురి హర్ష వర్ధన్ రమాదేవి హెల్త్ అసిస్టంట్ దాసు ఏంఏ లు పద్మ శరమ్మ సుమిత్ర,హైమావతి కళావతి అనురాధ రాజేశ్వరి సునీత పారిజాత ప్రతిభా మరియు ఆశ కార్యా కర్తలు పాల్గొన్నారు

తిమ్మాజిపేట : నేడు తిమ్మజిపెట మండలంలోని పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎం స్వప్న తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం ఆశా వర్కర్స్ కు పల్స్ పోలియో బూత్ మెటీరియల్స్ పంపిణీ చేశారు.

పెద్దకొత్తపల్లి : నేటి నుండి అనగా మూడు 3,3,2024, ఆదివారం నుంచి 5, 3, 2024 వరకు అంగన్వాడి ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ మండల మండల కూడలి లలో, గ్రామ గ్రామాన చిన్న పిల్లలకు పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని మండల వైద్యాధికారి రోహిత్ కుమార్ ఒక ప్రకట నలో తెలిపారు. శనివారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ వరకు పోలియో చుక్కలపై విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రోహిత్ కుమార్ ,సిహెచ్ఓ జి వి ఎస్ శ్రీనివాస్, సూపర్వైజర్ బాలాజీ సింగ్, డిఈఓ మల్లికార్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

అభయుడి సన్నిధిలో మాజీ చైర్మన్ కుటుంబీకులు



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని ఉరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ బెక్కెరి రాజశేఖర రెడ్డి కుటుంబీకులతో కలిసి స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.శనివారం బెక్కెరి రాజశేఖర రెడ్డి తనయుడు పవన్ కుమార్ రెడ్డి, కోడలు కీర్తన రెడ్డి, మనవరాలు ఆశ్వీ రెడ్డిలతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని.. ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దేవాలయం సిబ్బంది, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యం పూజల కొరకు విరాళం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

తిమ్మాజిపేట మండలంలోని అప్పాజీపల్లి గ్రామ సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో నిత్య పూజ నిధికి కోసం ఎదిరేపల్లి గ్రామానికి చెం దిన చిలుక వైష్ణవి సాయి రోహన్ రెడ్డి దంపతులు ఒక లక్ష నూట పదహారు రూపాయలు దేవస్థాన కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి రాందేవ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సురేందర్ రెడ్డి రాజేందర్ రెడ్డి ఎల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

చిన్నారులకు అన్నప్రాసన

నవతెలంగాణ- కోడేరు



. మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో గల రెండవ అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి టీచర్ కృష్ణమ్మ అన్నప్రాసన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు, బాలిం తలు, గర్భవతులు అంగ న్వాడి ద్వారా వచ్చే పౌష్టికారాన్ని పొంది ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్య వంతులు కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం వెల్టూరు గ్రామంలో శనివారం నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణకు గ్రామంలో 216 పశువులకు టీకాలు వేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ కె నరేందర్ తెలిపారు. రైతులు ఈ కార్యక్రమాన్ని అందుబాటులో ఉండి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం రోజు పిరాట్వానిపల్లీ గ్రామంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కమల, బాలకోటి, చెన్నయ్య, ఎండి హబీబ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
నారాయణపేట - గద్వాల్
ఆదివారం | మార్చి 03, 2024 | www.navatelangana.com

గురుకుల పాఠశాలను కలెక్టర్ పరిశీలన



నవ తెలంగాణ - మరికల్

మరికల్ పట్టణంలో గల మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల (కోట కొండ) పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు తిరిగి విద్యా బోధనను పరిశీలించారు. ఒక తరగతి గదిలో కొనసాగుతున్న డిజిటల్ క్లాస్ కి వెళ్లి విద్యార్థులు తిలకిస్తున్న పాఠ్యాంశాన్ని కలెక్టర్ పరిశీలించారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని, వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని ఆ పాఠశాల ప్రిన్సిపల్ హబీబ్ ఉన్నిసా కు కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థుల వసతి, సదుపాయాల గురించి ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మొత్తం 480 మంది విద్యార్థులకు గాను 444 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రస్తుతం ఉన్న మరుగు దొడ్ల కు అదనంగా ఇంకా కొన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని, అలాగే పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ అవసరమని పాఠశాల ప్రిన్సిపల్ కలెక్టర్ ను కోరారు. ఈ విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ సెకండియర్ ఇంగ్లీష్ పరీక్ష



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలో శనివారం ద్వితీయ సంవత్సరం ఆంగ్లము- నాలుగవ రోజు పరీక్షకు 323 గాను 322 మంది విద్యార్థులు హాజరు అయ్యారు.1 మంది గైర్హాజరయ్యారు. ప్రిన్సిపల్ పి శశిధర్ రెడ్డి డిపార్మెంట్ ఆఫీసర్ కృష్ణ వర్ధన్ తెలియజేశారు

ఘనంగా శ్రీపాదరావు జయంతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ పాల్గొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గవించి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా వారి జయంతిని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎ.ఓ వీరబద్రప్ప , జెడ్పి సి. ఈ.ఓ కాంతమ్మ , జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఒకే కుటుంబంలో ముగ్గురు ఉద్యోగాలు

- తేజ కుమార్ కి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు
- మరొకరికి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు

నవతెలంగాణ - గట్టు



ఆసియా ఖండంలోని విద్యలోని వెనుకబడిన మండలం అంటే గుర్తుకొచ్చేది గట్టు మండలం. ఇలాంటి మండలంలోని మండల కేంద్రంలోని ఉన్న బంగారు వజరమ్మ బొజ్జయ్య వీరికి ముగ్గురు సంతానం ఇద్దరి కొడుకులు ఒక కూతురు. ఇందులో ఇద్దరు కొడుకులకు మరియు కోడలుకు ఇటీవల వెలువడిన వాటిల్లోని పెద్ద కుమారునికి బంగారు తేజ కుమార్ మూడు ప్రభుత్వ ఉద్యోగాలు పొందారు. రెండవ కుమారునికి రాజకుమార్ కు గ్రూప్ జాబ్ కు సెలెక్ట్ అయ్యాడు. కుమారుడు భార్యకు నాలుగు ప్రభుత్వ ఉద్యోగులు డిఎల్ జేఎల్ పిజిటి టీజీటీ ఎంపికైనది. అంతకు ముదు బొజ్జయ్య కు విద్యుత్ శాఖలో లైన్మెన్ గా ఉద్యోగం నిర్వహిస్తున్నాడు.

శాసన సభ స్పీకర్ ని కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ : మక్తల్



హైదరాబాదులో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ని, శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కలసిన పెద్దలు మాన్వి రామారావు , మాజీ మార్కెట్ చైర్మన్ జి. రవికుమార్ యాదవ్, ఉట్కూరు మండల యువ నాయకుడుఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి.

ప్రశాంత వాతావరణంలో పరీక్షలు : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ తెలిపారు. శనివారం గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసారు. కేంద్రంలో సీసీ కెమెరాలు, వసతులు, పరీక్షా నిర్వహణ తీరును ఆరా తీశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కు అధికారులు వివరించారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు సెల్ ఫోన్లు తీసుకురాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.పరీక్షా కేంద్రంలో మొత్తం 369 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 12 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు సంబంధిత అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హృదయ్ రాజ్, కళాశాల ప్రిన్సిపల్, చీఫ్ ఎగ్జామినర్ తదితరులు ఉన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా కార్యకర్త పనిచేయాలి

నవ తెలంగాణ : ఇటిక్యాల



గ్రామాలలో ఉన్న కార్యకర్తలందరూ సమిష్టి కృషితో పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ సంపత్ కుమార్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని కొండేరు గ్రామ శివారులో కాంగ్రెస్ పార్టీ ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతన ఉమ్మడి ఇటిక్యాల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ సంపత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. అలాగే నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో 5 మందితో ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నేను ఓటమి చెందినప్పటికీ నియోజకవర్గంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేయడం జరుగుతుందన్నారు. పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగ మార్చిందన్నారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటుందని ఆయన ధీమ వ్యక్తం చేశారు. అలాగే ఈ నెల 6 తేదీ నుండి రేవంతన్న దండుగా ప్రజా పాలనకు అండగా అలంపూర్ నుండి అచ్చంపేట వరకు కాంగ్రెస్ పార్టీని పటిష్టంచేస్తూ పాదయాత్ర చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం కొండపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొల్ల నరసింహులు, వేముల గ్రామానికి చెందిన మహేష్ బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇటిక్యాల మండల అధ్యక్షుడు రుక్మానంద రెడ్డి, అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, మహిళ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధా, జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, వేముల శ్యామ్, నీలి శ్రీనివాసులు, వడ్డేపల్లి రాజు, కలుగొట్ల తేజ, ఎర్రవల్లి బజారన్న, అల్లాబకాష్, యువరాజు మరియు మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

లిటిల్ స్టార్ హై స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్



నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్స్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో శనివారం విద్యార్థి ,విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై బాల్య వివాహాలు, గుడ్ టచ్, బడ్ టచ్, మహిళల అక్రమ రవాణా, అమ్మాయిలను వేదించడం, బాలకార్మిక వ్యవస్థ, అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలి, మూఢనమ్మకాలు మొదలగు వాటి పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీ దేవీ మాట్లాడుతు పేట జిల్లాలో మహిళలు హక్కులు, రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పని చేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురి చేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మానుష ప్రాంతాలలో అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే అత్యవసర సమయంలో షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 కు లేదా డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు బల రాజ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్



జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఆధ్వర్యంలో దుద్దిల్ల శ్రీ పాదరావు జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వర్గీయ దుద్దిల్ల శ్రీ పాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ నాగేంద్రుడు మాట్లాడుతు దుద్దిర్ల శ్రీ పాదరావు సౌమ్య మనస్తత్వం గల వ్యక్తిగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజల కష్ట, సుఖాలలో పాలు పంచుకొని ప్రజా నాయకునిగా గుర్తింపు పొందారని తెలిపారు. స్పీకర్ గా ఉన్న సమయంలో నిజాయితీ నిరాడంబరతగ ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోయే విధంగా, రాష్ట్ర అభివృద్ధిలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని ఆయన చేసిన సేవలను కొనియాడారు. దుదిల్ల శ్రీ పాదరావు ను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరెంట్ శంకర్ లాల్, ఎస్సై లు సునీత, శివశంకర్, జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ సిబ్బంది, ఆర్మ్డు రిజర్వ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

శిశు సంక్షేమ శాఖ అధికారిని సన్మానం



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి డి డబ్ల్యు ఓ గా కే. నరసింహారావు సార్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని డి డబ్ల్యు ఓ కార్యాలయంలో శనివారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాయకులు శాలువ, పుష్ప గుచ్ఛముతో సన్మానించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు కే.కాశప్ప మాట్లాడుతు జిల్లాలో 2016 వికలాంగుల చట్టాన్ని అమలుపరచుటకు కృషి చేయాలని కోరారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న మ్యారేజ్ ఇన్సెంటివ్ దాదాపుగా 40 మందికి పైగా అప్లై చేసుకున్నారని వాటిని వెంటనే రావడానికి ప్రయత్నం చేయాలని కోరారు. అందుకు డి డబ్ల్యు ఓ అధికారి స్పందిస్తూ వికలాంగుల పథకాలు అమలయ్యేటట్లు కృషి చేస్తానని తెలిపినట్టు అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు కే. కాశప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి రాధ, జిల్లా ఉపాధ్యక్షులు బాల్ రాజు, జిల్లా సహాయ కార్యదర్శి లు నారాయణరెడ్డి, ఖతల్ తదితరులు పాల్గొన్నారు.

పి.ఆర్.టి.యు తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షుడు గా భరత్ కుమార్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పి.ఆర్.టి.యు తెలంగాణ జోగులాంబ గద్వాల జిల్లా గౌరవ అధ్యక్షుడు గా మల్దకల్ మండలం బిజ్వారం పాఠశాల లో పనిచేస్తున్న భరత్ కుమార్ ను నియమించినట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు.భరత్ కుమార్ నియామకం పట్ల జిల్లా అధ్యక్షుడు తిమ్మప్ప, ప్రధాన కార్యదర్శి సాతర్ల రఘు, హర్షం వ్యక్తం చేశారు భరత్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తమ సంఘం ముందు ఉంటుంది అని తెలిపారు

విజయ్ గౌడ్‌కు ఘన నివాళి

నవతెలంగాణ - గట్టు

మండల పరిధిలోని చింతలకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయ్ గౌడ్ ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎమ్మెల్యే వెంటనే జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, ఎంపీపీ విజయ్ , జెడ్పీటీసీ రాజశేఖర్, జెడ్పీటీసీ బాసు హనుమంతు నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శివాలయం లో మెట్ల పూజ

నవతెలంగాణ గట్టు

మండలం పరిధిలోని బల్గేర గ్రామంలో శివాలయం నందు శివ స్వాములు ఏర్పాటు చేసిన మెట్ల పూజ కార్యక్రమలో జడ్పిటిసి బస్సు శ్యామల హనుమంత నాయుడు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శివ స్వాములు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం భక్తులకు నిర్వహించారు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో శ్రీశైల మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

బంగారం వితరణ

నవతెలంగాణ- ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా దరుర్ మండలం కు చెందిన శ్రీదర్ అర తోలం 1/2 బంగారం దెవాలయ పెద్దలకు అందజేయడం జరుగుతుంది వారికి అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు వారికి ఎల్లప్పుడూ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుతున్నామన్నారు.పాగుంట వెంకటాపురం దేవస్థానం కె టి దొడ్డి మండలం జోగులాంబ గద్వాల జిల్లా లో ఉందన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని కొల్లూర్ గ్రామంలోని ఎంపీయుపిఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినో త్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపా ధ్యాయులుగా చాలా చక్కగా పాఠాలు బోధించారు . ఈ సందర్భంగా కలెక్టర్ గా రణీత ,డిఈ ఓగా నాగేష్ ,ఎంఈఓ గా ఎం అనిత చాలా చక్కగా విధులు నిర్వహించారు .ఉపాధ్యాయులైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్ కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయుల బృందం రామకృష్ణ సార్,సుజాత కుమారి ,తస్లిం పాల్గొన్నారు.

మక్తల్ :మక్తల్ పట్టణం లోని, ప్రాథమిక పాఠశాల ఎస్సీ వాడ యందుబిఈరోజు లిబిస్వయం పరిపాలన దినోత్సవ'బిలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుండి ప్రతి తరగతి గదిలో ఉపాధ్యాయులైన విద్యార్థులు పాఠాలను చక్కగా బోధించారు. "స్వయం పరిపాలన దినోత్సవ" సందర్భంగా ప్రధానోపాధ్యాయులుగా బాలకృష్ణ, జిల్లా కలెక్టర్ గా అఖిల్, జిల్లా విద్యాధి .కారిగా అమృత,మండల విద్యాధికారిగా భవాని, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గా ఆంజనేయులు, మున్సిపల్ చైర్మన్ గా నవ్యశ్రీ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయు లుగా లిబినీహారిక, నేహా,నవ్యశ్రీ,రాజేశ్వరి,మహాలక్ష్మి,చందన,అశ్విని, శ్రీ హరి, నితిన్,మనోహర్, అక్షిత్, హర్షతరుణ్, శివకుమార్, అనుజ్‌లి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లిపాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్,బిలి లిఉపాధ్యాయులు,శ్రీనివాస్ రావు, రవీందర్,శ్రీమతి వనజలి పాల్గొన్నారు....

మరికల్ : మరికల్ మండలంలో లాల్కోట క్రాస్ రోడ్ దగ్గర గల గౌతమ్ మోడల్ స్కూల్ లో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు చక్కగా బోధించారు. విద్యార్థులకు చక్కగా బోధించిన విద్యార్థిని ఉపాధ్యాయులకు బహుమతులను అంద చేశారు. పాఠశాల హెచ్ఎం గా స్పందన, కలెక్టర్ గా విష్ణువర్ధన్, డీఈఓ గా నవ్య, ఎంఈఓ గా నరసింహ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ కొత్తపల్లి రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాధిక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్ : మాగనూరు మండలం నేరడగం గ్రామంలో శ్రీ సిద్ధలింగేశ్వర విద్యాలయం ఇమీ - నెరడగం గ్రామంలో శనివారం విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపు కున్నారు. స్వామీజీ అవతారం లో గణేష్, కలెక్టర్ గా అవసలి మమత, డిఈఓ గా శ్రీనాథ్, ఎంఈ ఓగా ఎస్ పవన్, ప్రధానోపాధ్యాయులుగా ఊట్కూర్ సింధుజ, మనేజ్మెంట్ గా ఎస్ శివ శంకర్ ఉన్నారు. అదనంగా 25 మంది ఉపాధ్యాయులుగా వారి పాత్ర పోషిస్తూ తోటి విద్యార్థులకు పాఠాలు చక్కగా బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం శ్రీ పంచమ సిద్ధలింగా మహా స్వాముల వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు చాలా చక్కగా నిర్వర్తించారని అలాగే క్రమశిక్షణతో పట్టుదలతో ఉన్నత లక్ష్యాలు చిన్నప్పటినుండే ఏర్పరచుకొని భవిష్యత్తులో ఉత్తమ పదవులు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం శ్రీ పంచమ సిద్ధలింగా మహా స్వాముల వారు, ప్రధానఉపాధ్యాయులు కె స్వాతి,మనేజ్మెంట్ గంగాధర్, పరుశురాం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ :

జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ వీధిలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. తమ తోటి విద్యార్థులకు విద్యార్థులు విద్యాబోధన చేయడం వలన సంతోషంగా ఉందని విద్యార్థులు అన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా బాధ్యతగా వ్యవహరించాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గా మరాఠీ భరద్వాజ్, పీఏగా నందిని, డీఈవో గా ఊట్కూర్ మణికంఠ, ఎంఈఓ గా ఆదిత్య శైక్షనిక, ప్రముఖ్ గ ఎస్. కార్తీక్, ప్రధాన ఆచార్యులుగా రాణి వ్యవహరించారు. అనంతరం పాఠశాల సమితి కోశాధికారి మరాఠీ వెంకట రాములు ఉపాధ్యాయ వృత్తి విశిష్టతను పాఠశాల అధ్యక్షులు క్రీడాకోరం కృష్ణారెడ్డి అభినందిస్తూ ఉపాధ్యాయులుగా విద్యాబోధనలు చేసిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానాచార్యులు కోడ్లి విజయలక్ష్మి, ఆచార్య బృందం పాల్గొన్నారు.



పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

నవతెలంగాణ ఉండవల్లి



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం నాడు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రిజ్వాన బేగం అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ. మండలంలోని 33 సెంటర్ లైన్ లో సుమారు 5 వేల 560 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు చేయాలని వారు ఆదేశించారు. సెంటర్లోనే నలుగురు సిబ్బందితో తప్పిపోకుండా మొదటి రోజే 100 శాతం పూర్తి చేయాలని వారు కోరారు. జీరో నుంచి అయి సమస్యలో పిల్లలందరికీ కార్యక్రమాల ద్వారా పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. అంగరహిత సమాజం నిర్మాణం కోసం అన్ని వర్గాల్లోని వాళ్ళందరూ సహకారం అందించాలని వారన్నారు. కార్యక్రమంలో సూపర్వై జర్లు హెల్త్ సిబ్బంది రూట్ మ్యాప్ అధికారులు పర్యవేక్షణ సిబ్బందితో కొనసాగుతున్నట్లు వారు తెలిపారు.

ఊట్కూర్ :మండల కేంద్రమైన ఊట్కూర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులచే పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించారు . నేడు పోలియో చుక్కల కేంద్రాలలో పోలియో చుక్కలు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు అందరికీ వేయడం జరుగుతుందని ఏర్పాట్లు అన్నీ పూర్తి చేయడం జరిగింద ని వైద్యాధికారి డాక్టర్ భవాని, ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ అన్నారు .ఈ సంవత్సరం మొత్తము ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 2029 , 4697 గృహాల గుర్తించడం జరిగిందన్నారు . ఒక ట్రాన్సిట్ పాయింట్ ద్వారా 14 పోలియో చుక్కల కేంద్రాల ద్వారా ఒక మొబైల్ టీం ద్వారా ఈ యొక్క చుక్కల మందు కార్యక్రమాన్ని ఆదివారం(పోలియో చుక్కల కేంద్రాలలో) సోమ వారము మంగళవారము ఇంటింటికి తిరిగి మిగిలిపోయిన పిల్లలకు పోలియో చుక్కల మందు వేయడం) మూడు రోజులు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వైద్యం శాఖ సిబ్బంది విద్యార్థులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

ఊట్కూర్ :పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అన్నారు మండల పరిధిలో నిల్ గుర్తి గ్రామంలో వైద్యశాఖ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు వైద్యశాఖ సిబ్బంది ఆశ వర్కర్లు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి వైద్య శాఖ ఏఎన్ఎం మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు పిల్లల అంగ వైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పోలియో చుక్కలు వేయించాలన్నారు రెండు చుక్కలు వేయించండి పోలియో పై విజయం సాధిద్దామన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వైద్యశాఖ సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

